News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :141 | ఖమ్మం | ఆదివారం, జూలై 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## 'యూరియా'పై భాజపా నేతలది వితండవాదం



రాష్ట్రంలో యూరియా సమస్యపై కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా నేతలు వితండవాదం చేస్తున్నారని, అసలు వానాకాలం సీజన్‌కే కేటాయింపుల మేరకు సరఫరా జరగలేదంటుంటే.. యాసంగి సీజన్ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. రాష్ట్రానికి కేంద్రం కేటాయించిన వివరాలు 2లో..

## చర్చకు మేం సిద్ధం.. కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. బనకచర్ల ఇష్యూ, రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలకు సంబంధించి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ శాసనసభ స్పీకర్‌కి లేఖ రాస్తే అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విదేశాలకు వెళ్లడంతో ఈ విషయం కేటీఆర్‌కి తెలియకపోవచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే దేవాలయం లాంటి అసెంబ్లీలో చర్చ జరగాలి. వివరాలు 2లో..

# న్యాయమంటే శిక్ష పడటమే కాదు..

## బాధితులకు భరోసా కల్పించాలె



- కోర్టుల్లోనే కాదు ప్రతి దశలోనూ న్యాయం ఉండాలె
- పిల్లలు, మహిళల రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం
- బాలికా సంరక్షణ కోసమే 'భరోసా'
- రాష్ట్ర వ్యాప్తంగా 29 భరోసా కేంద్రాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మహిళలు, పిల్లల రక్షణకు తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాల రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయం జరగడం అంటే నేరం చేసిన వారికి శిక్షపడటమే కాదని, బాధితులకు భరోసా కల్పించేలా ఉండాలని అభిప్రాయపడ్డారు. బాలికా సంరక్షణ కోసం తెలంగాణ "భరోసా" ప్రాజెక్టును తీసుకొచ్చింది.
అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఎంసీహెచ్ ఆర్డీలో చిన్నారులపై లైంగిక వేధింపుల నిర్వహించిన సదస్సులో సీఎం మాట్లాడారు. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో ఈ సదస్సును ఏర్పాటు చేయడం చాలా అవసరమని తాను భావిస్తున్నట్టు చెప్పారు. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతో కీలకమైన ఈ సదస్సు నిర్వహిస్తున్న రాష్ట్ర పోలీసుశాఖను, నిర్వాహకులను సీఎం అభినందించారు. మహిళలు, బాలికలపై నేరాలను నియంత్రించడమే కాకుండా చట్టపరమైన అన్ని రక్షణలను కల్పించాలని అన్నారు. రాష్ట్రంలోని భరోసా కేంద్రాల ద్వారా బాధిత మహిళలు, వివరాలు 2లో..

## చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు

- అధికారుల తీరుపై హైకోర్టు వ్యాఖ్య
- శిఖం పట్టా.. శిఖం సర్కారీ భూములు వేర్వేరు
- శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులే



చట్టాలు తెలియకుండా అధికారులు పని చేస్తున్నారని హైకోర్టు వ్యాఖ్యానించింది. రెవెన్యూ చట్టాల గురించి నీటిపారుదలశాఖ అధికారులు కనీస అవగాహన పెంచుకోవాలని సూచించింది. శిఖం పట్టా భూములు, శిఖం సర్కారీ భూములు వేర్వేరని, శిఖం పట్టాదారులు పరిహారానికి అర్హులేనని హైకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టు కుడికాలువ 9వ ప్యాకేజీలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం మల్కపేట గ్రామ పెద్దచెరువు వద్ద పనులు చేపట్టరాదని, చెరువును నీటితో నింపకుండా ఆదేశాలివ్వాలంటూ ఆ గ్రామానికి చెందిన రైతులు వేర్వేరుగా రెండు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ పనుల వల్ల జీవనాధారమైన పంటలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. పట్టా భూములని, భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలంటూ మే 9న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ కాళేశ్వరం కుడి ప్రధాన కాలువ 12 కిలోమీటర్లు ఉంటుందని, దీనికింద సిరిసిల్ల, వేములవాడ, కోనారావుపేట మండలాల్లో 25,694 ఎకరాల ఆయకట్టు సాగవుతుందన్నారు. మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్తా, సుద్దాల, రామన్నపేట, మరుపాకల గుండా కుడి ప్రధాన కాలువ వెళుతుందని, ఇక్కడ రైతులు తరచూ పనులను అడ్డుకుంటున్నారన్నారు. మల్కపేట చెరువు (పెద్దచెరువు) కోనారావుపేట మండలం వరకు 9.200 కి.మీ. పూర్తయిందని, అక్కడి వరకు నీటిని వదులుతున్నట్లు తెలిపారు. వివరాలు 2లో..

## మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి



: రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానా శ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవు తుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరా వతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేం దుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. వివరాలు 2లో..



## రాజధానికి మలివిడతలో 34,964 ఎకరాల భూసమీకరణ

రాజధాని అమరావతి నిర్మాణానికి మలివిడతలో 13 గ్రామాల పరిధిలో 34,964 ఎకరాల భూసమీకరణకు ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శనివారం జరిగిన సీఆర్‌డీఏ 50వ సమావేశంలో ఆమోదం తెలిపారు. దీనిలో పట్టాభూమి 26,369.5 ఎకరాలు, ప్రభుత్వభూమి 5,207.42 ఎకరాలు ఉంది. మిగతావి ఎసైన్డ్, ఇతర కేటగిరీల భూములు. ఈ భూముల సమీకరణకు 16 ప్రత్యేక యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నారు. 16 మంది డిప్యూటీ కలెక్టర్లు, 16 మంది తహసీల్దార్లు సహా పలువురు అధికారుల్ని నియమిస్తారు. 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ వివరాలు 2లో..

## ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?



వైకాపా ఖాళీ అవడం ఖాయమని రా ష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వైకాపా నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు అరాచకాలు చేసి, ప్రజలను పీడించుకొని తిని.. నీతులు చెబుతున్నారని ధ్వజమె త్తారు. త్వరలో వైకాపా కార్యాలయానికి వివరాలు 2లో..

## 100 అసెంబ్లీ సీట్లు గెలిచేది భాజపానే



- వచ్చే ఎన్నికల్లో 15 లోక్‌సభ స్థానాలూ మావే
- రామచందర్‌రావు ధీమా
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ
- హామీలు అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ

'కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి ఏవీ అమలు చేయలేదు. ఈ ప్రభుత్వంపై భాజపా ధర్మయుద్ధం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడం ఖాయం. నాయకులు, కార్యకర్తల సహకారంతో రాష్ట్రంలో భాజపాను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తా' అని ఆ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. శనివారం ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు, పార్టీ ముఖ్య నేతలు హాజరై అభినందించారు. అంతకుముందు ఉదయం పార్టీ నేతలు, కుటుంబ సభ్యులతో కలిసి చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించిన వివరాలు 2లో..

## రేవంత్ కు బేసిన్ లు తెలియదు... బెండకాయలు తెలియదు

- రైతు సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్న కేటీఆర్
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని సవాల్
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమా జిగూడ ప్రెస్‌క్లబ్‌కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం వివరాలు 2లో..

## చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి



- నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' ప్రారంభం
- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు, పథకాలపై ఆరా
- గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అని విమర్శ
- చంద్రబాబు సీఎం అయ్యాక వ్యవస్థలు గాడిలో పడుతున్నాయని వ్యాఖ్య

వివరాలు 2లో..

# న్యాయమంటే శిక్ష పడటమే కాదు..

- మొదటి పేజీ తరువాయి

బాలలకు పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయని సీఎం వివరించారు. భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం చెప్పారు. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యమని వివరించారు. పోక్సో, జువైనల్ చట్టాల ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు సంపూర్ణ రక్షణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధం ఉందని చెప్పారు. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలని అన్నారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు జడ్జిలు, రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో వ్యవస్థలన్నీ గాడిన పడుతున్నాయి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రజలతో నేరుగా మమేకమయ్యే లక్ష్యంతో టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తన నియోజకవర్గ పరిధిలోని స్టోన్ హౌస్ పేటలో పర్యటించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. ప్రజల సమస్యలను ఓపికగా వింటూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ పాలనా విధానాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. అయితే, చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరిస్థితుల్లో మార్పు వస్తోందని, వ్యవస్థలన్నీ క్రమంగా గాడిలో పడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
కోటంరెడ్డి నిన్న కూడా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నిన్న నెల్లూరు రూరల్ 34వ డివిజన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# 100 అసెంబ్లీ సీట్లు గెలిచేది భాజపానే

- మొదటి పేజీ తరువాయి

రామచందర్‌రావు.. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడి నుంచి ఊరేగింపుగా పార్టీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకోగా కార్యకర్తలు, నేతలు ఘన స్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. "వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం జరిగిన సభలో చెప్పారు. బహుశా ఆ నాయకులు నాలుక జారి మాట్లాడినట్లున్నారు. 100 ఎమ్మెల్యే, 15 ఎంపీ సీట్లు గెలిచేది భాజపానే. మోదీ ప్రభుత్వం తెలంగాణకు 12 లక్షల టన్నుల యూరియా సరఫరా చేసింది. అదనంగా 2 లక్షల టన్నులు మంజూరు చేసింది. అయినా యూరియా లేదంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. ఎమర్జెన్సీ అనంతరం కాంగ్రెస్ పార్టీ మతపరమైన రాజకీయాలతో రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం వంటి పదాలను చేర్చింది" అని రామచందర్‌రావు ఆరోపించారు. ఎంపీ ఈటల రాజేందర్ కొత్త అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

**చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న రామచందర్‌రావు**

**600 రోజులు అవుతున్నా హామీల అమలేదీ?**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.
"కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు పట్టం కట్టారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పారు. 600 రోజులు అవుతున్నా అమలు కావడం లేదు. 6 గ్యారంటీల్లో 63 అనుబంధ హామీలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో ఊరూరా పంచారు. సోనియా, రాహుల్‌గాంధీ సంతకాలతో వార్తా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. ఏ ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు కానందున తమను కాంగ్రెస్ మోసం చేసిందని ప్రజలు భావిస్తున్నారు" అని రామచందర్‌రావు లేఖలో పేర్కొన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని సీఎంను కోరారు.

# రేవంత్ కు బేసిన్ లు తెలియదు... బెండకాయలు తెలియదు

- మొదటి పేజీ తరువాయి

ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి బేసిన్‌ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతుబంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు. ఇప్పటివరకు రైతులకు ఎకరానికి 19 వేల రూపాయలు ఎగ్గొట్టి అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చంద్రబాబుకు కోవర్ట్ అని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ సమర్థించారు. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టుగా చెప్పారని, ఆయనను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. తాము కల్పించిన ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటూ సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. సీఎం తన సభల్లో బూతులు మాట్లాడుతూ రంకెలు వేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. చర్చకు కేసీఆర్ అవసరం లేదని, తామే చాలని అన్నారు. మందబలంతో కాకుండా 10-15 మందితోనే ప్రెస్‌క్లబ్‌కు వస్తామని, మీడియా ముందే అన్ని విషయాలు తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మంత్రికే ఫేక్ లెటర్.. మావోయిస్టుల పేరిట సీతక్కపై విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

ఆ లేఖలో సీతక్కను మహిళ అని కూడా చూడకుండా సిగ్గు పడాలంటూ పేర్కొనడం కొంత అనుమానాస్పదంగానే కనిపించింది. జీవో 49 అంశాన్ని ప్రస్తావించారు. ఆదివాసీ బిడ్డగా, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యం పొందిన మంత్రి సీతక్క సొంత నియోజకవర్గంలో ఈవిధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని పేర్కొన్నారు. దీనిపై సీతక్క మీడియాతో మాట్లాడారు. ఇది మావోయిస్టులు రాసిన లేఖ కాదంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఈ లేఖపై మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ ఇవాళ క్లారిటీ ఇచ్చారు. ఆ లేఖ తాము రాయలేదని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులను మంత్రి సీతక్క పట్టించుకోవడం లేదంటూ జూన్ 26న విడుదలైన ప్రకటనతో తమకు సంబంధం లేదని పేర్కొన్నారు. దీంతో ఆ లేఖ రాసిందెవరు..? ఎలా మీడియాకు వచ్చింది. ఏయే వాట్సాప్ గ్రూపుల ద్వారా సర్క్యులేట్ అయ్యింది.. దీని వెనుక ఎవరున్నారు..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆదివాసీ బిడ్డగా రాజకీయాల్లోకి వచ్చిన సీతక్క గతంలో పీడిత జనాల పక్షాన పోరాటాలు చేశారు. ఆమెపై మావోయిస్టుల పేరిటే లేఖ విడుదల చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపింది.

## అరుదైన భూమీతో చైనా ఆధిపత్య పోరు.. భారీ మూల్యం చెల్లించుకుంటున్న డ్రాగన్..

చైనా గనులు, శుద్ధి కర్మాగారాలు ప్రపంచంలోని అరుదైన మట్టి లోహాలను, కొన్ని అరుదైన మట్టి రకాలను ఉత్పత్తి చేస్తాయి. ఇది చైనా ప్రభుత్వానికి ప్రపంచ వాణిజ్యంపై పట్టును ఇస్తుంది. కానీ ఉత్తర చైనాలో కొన్నేళ్లుగా అరుదైన మట్టి ప్రాసెసింగ్ నుండి విషపూరితమైన బురదను 10 కిలోమీటర్ల కృత్రిమ సరస్సులోకి వదులుతున్నారు. దక్షిణ-మధ్య చైనాలో అరుదైన మట్టి గనులు ఒకప్పుడు పచ్చగా ఉన్న లోయలను విషపూరితం చేశాయి, కొండ ప్రాంతాలను కూడా ఎర్ర బంకమట్టిగా మార్చాయి. కానీ ఇప్పుడు అరుదైన మట్టి గనులలో ఆధిపత్యం సాధించడం, చైనాకు భారీ నష్టాన్ని తెచ్చిపెట్టింది. ఇంకా చాలా సంవత్సరాలుగా తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగించింది. 1990 నాటికి పారిశ్రామిక ప్రపంచం కఠినమైన నిబంధనలతో ఉండేది. పరిశ్రమల నుండి పర్యావరణ హానిని కూడా అంగీకరించడం మానేసింది, ఆ సమయంలో అరుదైన మట్టి గనులు, ప్రాసెసింగ్ కేంద్రాలు మూసివేయబడ్డాయి. చైనాలోని మంగోలియాలో ఉన్న బాటౌ నగరం, అరుదైన మట్టి పరిశ్రమకు ప్రపంచ రాజధానిగా పేరొందింది. కానీ ఇక్కడ, వీకువాంగ్ ఆనకట్ట అని పిలువబడే ఒక పెద్ద బురద సరస్సు ఉంది. ఈ సరస్సు నుండి ఎండిపోయిన బురదలోని సీసం, కాడ్మియం వంటి భారీ లోహాలు, రేడియోధార్మిక థోరియం గాలిలోకి వ్యాపిస్తున్నాయి. వర్షాకాలంలో ఈ విషపూరిత మిశ్రమం భూగర్భ జలాల్లోకి చొచ్చుకుపోతుంది. ఈ ఆనకట్ట 1950లో సరైన లైనర్ లేకుండా నిర్మించబడింది, దీనిని పునర్నిర్మించడం కష్టం.
కానీ చైనా విద్యావేత్తలు, ఇతర నిపుణులు సంవత్సరాల తరబడి కొన్ని పద్ధతులు, నిర్లక్ష్యం తర్వాత కూడా పర్యావరణ నష్టం అలాగే ఉందని, అదేవిధంగా ప్రభుత్వ మంత్రిత్వ శాఖ అయిన బీజింగ్‌లోని ఎలైట్ చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పరిశోధకులు గత సంవత్సరం బాటౌ ప్రాంతంలో గాలి, టైలింగ్ చెరువు కాలుష్యం
గురించి హెచ్చరించారు. బాటౌ రేడియేషన్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఆఫీస్ 2009లో గోబీ ఎడారిలోని నగరానికి ఉత్తరాన 80 మైళ్ల దూరంలో ఉన్న బయాన్ ఓబో ఇనుప ఖనిజం, అరుదైన మట్టి గనిలో రేడియోధార్మిక థోరియం పర్యావరణంలోకి విడుదలవుతోంది అని హెచ్చరించింది. 2003లో బాటౌలోని పిల్లలలో మేధో అభివృద్ధి రుగ్మతలు, మూత్రంలో హానికరమైన అరుదైన మట్టి స్థాయిలు ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. దక్షిణ-మధ్య చైనాలో చాల అక్రమ గనులు ఆమ్లాలు, అమ్మోనియాను బయటికి వదిలి వరి పొలాలను విషపూరితం చేశాయి. చైనా నాయకులు పరిశ్రమను శుభ్రం చేయడానికి ఎన్నో బిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. 2010లో బాటౌ టైలింగ్స్ సరస్సు పూర్తిగా కాలుష్యంతో నిండి పోయింది. అమెరికా యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య వివాదాల కారణంగా చైనా ఎగుమతులను నిలిపివేసింది అలాగే దక్షిణ-మధ్య చైనాలోని లాంగ్నాన్ సమీపంలో విడిగా తవ్వే భారీ అరుదైన మట్టి ఎగుమతులను పరిమితం చేసింది.

# చర్చకు మేం సిద్ధం.. కేసీఆర్‌ను అసెంబ్లీకి రమ్మనండి

- మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో చర్చకు సిద్ధమని సవాల్ చేయాల్సిన కేటీఆర్ ప్రెస్ క్లబ్?లో చర్చ చేద్దాం అంటున్నారు. ప్రెస్ క్లబ్?లో చర్చ చేయడం సరైన విధానం కాదు. తెలంగాణ ప్రజానీకానికి తెలియాలంటే అసెంబ్లీలోనే చర్చ జరగాలి. చర్చకు మేము సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్?కు సవాల్ విసురుతున్నా.. చర్చ బషీర్ బాగ్?లో కాదు శాసన సభలో చేద్దాం. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయండని కేసీఆర్?తో లేఖ రాయించండి. కేసీఆర్?ను అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనమని చెప్పండన్నారు. మేము చర్చకు బయపడే వాళ్లం కాదన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట సవాళ్లు చేయడం ఏంటని ఫైర్ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి చూపిస్తామని కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.
బనకచర్లకు పునాది వేసింది బీఆర్ఎస్.. బేసిన్లు, భేషజాలు లేవని ఏపీకి నీటిని కట్టబెట్టింది ఆ పార్టీనేనని ఆరోపించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్?తో నీటి ఒప్పందాలు చేసుకుంది ఎవరని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు, బనకచర్లపై అప్పుడు మౌనంగా ఉన్నది ఎవరని నిలదీశారు. తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీనేనని విమర్శించారు.

## ఐదేళ్లు అరాచకాలు చేసి.. ఇప్పుడు నీతులు చెబుతున్నారా?

- మొదటి పేజీ తరువాయి

టూ-లెట్ బోర్డు పెట్టబోతున్నారని.. అందుకే ఆందోళనలో ఆ పార్టీ నాయకులు ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. బియ్యం కొట్టేసిన దొంగతో ప్రెస్ మీట్ పెట్టించ డం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. దొంగల తో ప్రయాణం చేస్తున్న జగన్ రెడ్డి.. పెద్ద దొంగ అని మంత్రి అన్నారు. సింగయ్య మృతికి సంబం ధించి విజువల్స్ అంతా క్లియర్‌గా ఉంటే తమకు ఎలాంటి సంబంధం లేదని జగన్ రెడ్డి తప్పిం చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగయ్య మృతితో ఎలాంటి సంబంధం లేనప్పుడు కుటుంబాన్ని ఎందుకు పరామర్శించారని మంత్రి ప్రశ్నించారు. కక్షపూరిత రాజకీయాలకు జగన్ కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని విమర్శించారు.

## మూడేళ్లలో అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తి

ఉండ వల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబా బు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు.స్మార్ట్ ఇండ స్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎక రాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీక రించారని వివరించారు. రాజధాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానా శ్రయం కోసమే 10వేల ఎకరాలు అవసరమవు తుందని మంత్రి నారాయణ అన్నారు. భూ సేకరణ వల్ల రైతులు నష్టపోతారనే ఉద్దేశంతోనే భూ సమీకరణకు వెళ్తున్నట్లు తెలిపారు. అమరా వతి రెండో దశ భూ సమీకరణకు ఇప్పటికే 7 గ్రామాల పరిధిలో 20 వేల ఎకరాలు ఇచ్చేం దుకు రైతులు సమ్మతించినట్లు తెలిపారు. ఉండ వల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబా బు అధ్యక్షతన నిర్వహించిన సీఆర్‌డీఏ 50వ అథారిటీ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వెల్లడించారు.స్మార్ట్ ఇండ స్ట్రీస్, స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు మరో 2,500 ఎక రాల చొప్పున కేటాయించేందుకు సీఎం అంగీక రించారని వివరించారు. అమరావతిలో 5 స్టార్ హోటళ్లకు అనుబం ధంగా 10వేల మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు అదనంగా 2.5 ఎకరాలు, 7,500 మంది సామర్థ్యంలో కన్వెన్షన్ సెంటర్ కట్టే సంస్థలకు మరో 2 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాజధాని నిర్మాణానికి అవసరమైన ఇసుకను కృష్ణా నదిలో తవ్వుకునేలా సీఆర్‌డీఏకు అనుమతులు మంజూరు చేశారు. ప్రణాళిక ప్రకారం వచ్చే మూడేళ్లలో రాజధాని అమరావతి తొలి దశ నిర్మాణం పూర్తవుతుందని నారాయణ స్పష్టం చేశారు.

## 'యూరియా'పై భాజపా నేతలది వితండవాదం

- మొదటి పేజీ తరువాయి

ఎరువులను సకాలంలో ఇవ్వాలని తాము అడుగుతుంటే, దానిని కూడా రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. "రాష్ట్రానికి కేంద్రం యూరియా సరఫరాలో కోత విధించిందని లెక్కలతో సహా చెబుతుంటే.. కేటాయించిన దానికంటే ఎక్కువ ఇచ్చామని భాజపా నేతలు మాట్లాడుతున్నారు. కేంద్రం ఈ వానాకాలం సీజన్ మొత్తానికి 9.8 లక్షల టన్నులు ఇవ్వాలి. అందులో జులై వరకు 6.60 లక్షల టన్నులు రావాల్సి ఉండగా.. 3.18 లక్షల టన్నులే పంపింది. మిగతా 3.42 లక్షల టన్నుల యూరియా వెంటనే సరఫరా చేయాలని కోరుతున్నాం. భాజపా నేతలు ప్రస్తుతం ఉన్న నిల్వలను ప్రస్తావిస్తూ.. అధికంగా ఉన్నాయనడం భావ్యం కాదు. భారత రాష్ట్ర సమితి నేతలకు.. మా ప్రభుత్వ చిత్తశుద్ధిని వేలెత్తి చూపే నైతికత లేదు" అని తుమ్మల పేర్కొన్నారు

**ఏఐతో తెగుళ్లను ముందే గుర్తించవచ్చు**

రాష్ట్రంలో రైతులకు త్వరలో కృత్రిమమేధ(ఏఐ) సాంకేతికతను అందుబాటులోకి తెస్తామని తుమ్మల తెలిపారు. శనివారం కృషివాస్ సంస్థ ప్రతినిధులు ఆయన్ను సచివాలయంలో కలిసి నూతన సాంకేతికతపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.."శాటిలైట్ ఇమేజింగ్‌కి ఏఐ జోడించి పంట తెగుళ్లు, వాతావరణ హెచ్చరికలు, నేల, తేమ సమాచారం తెలుసుకోవచ్చు. పొలంలో ఎక్కడ, ఏ మొక్కకు తెగులు సోకిందో గుర్తించి, దానికి పిచికారీ చేయాల్సిన మందును కూడా సాంకేతికత తెలియజేస్తుంది" అని తెలిపారు.

## చట్టాలు తెలియకుండా పనిచేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

మల్కపేట, నాగారం, సుద్దాల, మరుపాక చెరువులను నీటితో నింపడం వల్ల భూగర్భ జలమట్టం పెరిగి పంటలకు ఉపయోగపడుతుందన్నారు. పిటిషనర్ల భూములు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని, భూసేకరణ చట్టప్రకారం వీటికి పరిహారం చెల్లింపు ఉండదన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి భూ రెవెన్యూ చట్టంలో 1317 ఫసలి సెక్షన్ 24 కింద శిఖం సర్కారీ భూములు ప్రభుత్వానికే చెందుతాయన్నారు. ఇక్కడ రైతులకు శిఖం పట్టా భూములని, రెవెన్యూ రికార్డుల్లో కూడా పట్టా భూములుగా నమోదయ్యాయన్నారు. శిఖం పట్టా భూముల్లో కాళేశ్వరం కుడికాలువ పనులు చేపట్టేట్లయితే భూసేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలన్నారు. శిఖం సర్కారీ భూములైతే పనులను కొనసాగించవచ్చంటూ పిటిషన్‌లపై విచారణను మూసివేశారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల.

● "కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన కొత్వాల కాంగ్రెస్ శ్రేణులు"



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 05,**సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ పైడిపల్లి మనోహర్ రావు అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధి గట్టాయిగూడెం లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతిక కాయం మీద కాంగ్రెస్ జెండాలి కప్పి కొత్వాల తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంతాపం తెలిపారు. మనోహర్ కుమారుడు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ను పరామర్శించి సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పీటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణ, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, డప్పు రాము, నల్లమల సత్యం, ఎస్కే షఫీ, కాటుమాల విజయబాబు, జగన్నాథం అజిత్, వేణు, రమేష్, చందు, కిరణ్,రాంబాబు,దాసరి యాకయ్య, భాషా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత.

● రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 05,**
సమాజంలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో- ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెం సొసైటీ ధాన్యం కొలుగోలు కేంద్రం వద్ద కొత్వాలతో పాటు సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణ కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తాయని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు చౌగాని పాపారావు, మైనే ని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సోముల గూడెం పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, గ్రామస్తులు కళారావు, కలకొండ నరసింహారావు, జగదీశ్వర్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని కలిసిన నెల్లూరి

● పార్టీ అభివృద్ధిపై విస్తృత చర్చ

● బండిని సన్మానించిన జిల్లా నేతలు



**సి కె న్యూస్ ప్రతినిధి:**భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

ఖమ్మం జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీని బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను స్పష్టం చేశారు.

ఈ భేటీలో ఖమ్మం జిల్లాలో బీజేపీ కార్యకలాపాలు, పునాదులు బలోపేతం చేయాల్సిన అవసరాలు, బూత్ స్థాయిలో కేడర్ నిర్మాణం, స్థానిక నాయకత్వ శక్తిని పెంపొందించడం, యువతను ఆకర్షించే కార్యక్రమాలు నిర్వహించాల్సిన విషయాలు చర్చకు వచ్చాయి.

బండి సంజయ్ మాట్లాడుతూ, "పార్టీని గ్రామీణ స్థాయిలో విస్తరించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త చొరవ చూపాలి. కేంద్ర పథకాలను ప్రజలకు చాటిచెప్పే బాధ్యత మనపై ఉంది. ప్రతి నియోజకవర్గం బలంగా మారాలంటే స్థానిక నేతలు బాధ్యతతో పని చేయాలి," అని సూచించారు.

ఈ సమావేశం ఎంతో సానుకూల వాతావరణంలో జరిగింది. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న జిల్లా నాయకుల సహకారం వల్లే బీజేపీ తెలంగాణలో దూసుకెళ్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. నెల్లూరి కోటేశ్వరరావు చూపిన మర్యాద, ఇచ్చిన అభినందనల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు

# రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోలేకనే బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతుంది.




● సీనియర్ జర్నలిస్ట్ పై చర్ల బహుజన్ సమాజ్ పార్టీ మా నాయకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము.

● బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి రాంబాబు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 05,**చర్ల మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల మీద బహుజన సమాజ్ పార్టీ చర్ల నాయకత్వం కొంతకాలంగా లేవనెత్తుతున్న విషయం విధితమే అన్నారు. అనంతరం చర్ల మండల కేంద్రంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిలో మండల తహశీల్దార్ హెచ్చరిక బోర్డు పెట్టడంతో చర్ల సీపీఎం పార్టీ భౌతిక దాడులకు పాల్పడటం గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఎద్దేవ చేశారు. రాజ్యాంగ బద్దంగా ఎదుర్కోలేక అట్టి ఆక్రమణల పట్ల వార్త రాసిన చర్ల సీనియర్ జర్నలిస్టు రవి కిరణ్ పై, బీ ఎస్ పీ పార్టీ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు.రాజ్యాంగ విరుద్ధంగా జర్నలిస్టులపై, బిఎస్పీ నాయకులపై సిపిఎం పార్టీ అమాయక గిరిజన మహిళలను ఉసగొల్పిభౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమని పిరికిపందచర్యగా పేర్కొన్నారు. సిపిఎం పార్టీ పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి ఉంటే స్థానిక మెజిస్ట్రేట్ తాసిల్దార్ వద్ద తమ నిజాయితీని నిరూపించుకుంటూ న్యాయపోరాటం చేయాలన్నారు. అంతేగాని బీఎస్పీ నాయకులపై, కబ్జాల గురించి కథనాలు రాసిన విలేఖరి పై సిపిఎం నాయకులు అమాయకులైన బహుజన ప్రజలను ఉసిగొల్పి భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సిపిఎం నాయకులకు రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఉంటే భావ ప్రకటన స్వేచ్ఛకు, పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించరని అన్నారు. విలేకరుల పై దాడులు, హత్యాయత్నాలు చేసి మిగతా విలేకరులను తమ వార్తలను రాయమనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పేద ప్రజల కుటుంబాలకు బీఎస్పీ పార్టీ ఎల్లప్పుడు అండగానే ఉంటుందని స్పష్టం చేశారు. పోరాటాల ముసుగులో ప్రభుత్వ భూములను కాజేయరాదని హితో పలికారు.శుక్రవారం జరిగిన దాడిలో అమాయక ప్రజలకు గాని, నిజాలు నిర్భయంగా రాస్తున్న విలేఖరుల పై ఏమైన జరిగితే సిపిఎం పార్టీ బాధ్యత వహిస్తుందా అని ప్రశ్నించారు. అమాయక ప్రజలను అడ్డం పెట్టుకొని కుటిల రాజకీయాలను చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు చెప్పారు. బీఎస్పీ నాయకులపై, సూర్య పత్రిక విలేకరిపై దాడి హత్యయత్నం చేసిన వారిని, వెనుక ఉండి నడిపించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ బహుజన సమాజ్ పార్టీ చర్ల మండల సీనియర్ నాయకులు కొండా చరణ్, సామల ప్రవీణ్,చెన్నం మోహన్, గోగికర్ రామ లక్ష్మణ్, గుర్రాల విజయ్, పంబి కుమారి, సుశీల, లక్ష్మి ,త్రిమూర్తులు, కొండ కౌశిక్, ములకల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పాలన అధికారి



● వీఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం

● రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు నిర్ణయం

**సి కె న్యూస్ ప్రతినిధి :**
గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నాం.

ఇందుకోసం గతంలో విఆర్వో, వీఆర్ఏ గా పనిచేసిన వారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించగా, రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్వో, వీఆర్ఏలకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

సోమవారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్‌తో కలిసి రెవెన్యూ సంఘాల ప్రతినిధులతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.

గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది, వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది.

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం.

మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయి. భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి. పదవులు శాశ్వతం కాదు, పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలి.

# స్వర్ణకార సంఘం సమక్షంలో ఆర్థిక సాయం అందజేత.

● జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి సమక్షంలో.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 5.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ
ఇటీవల మరణించిన పోత్కునూరి శ్రీనివాస్ చారి గారి కుటుంబానికి యాదాద్రి భువనగిరి జిల్లా స్వర్ణకార సంఘం ఆద్వర్యంలో ప్రాఘాడ సానుభూతి తెలిపి వారికి 20000-00 రూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది అద్యక్షులు కొండపర్తి బాలా చారి గారు ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్ గారూ కోశాధికారి తంగల్లపల్లి గిరిధరాచారి గారు గౌరవ సలహాదారులు సాలేట గోవర్దన్ చారి గారు వెల్దుర్తి రఘునాథ్ గారు ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆకారం రాజేష్ చారి గారు సహాయ కార్యదర్శి వళ్ళబోజు సతీష్ చారి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు తదితర స్వర్ణకారులు ఆర్థిక సహాకారంలో భాగస్వాములు అయ్యారు

# కొత్త స్టాంప్ విధానం రూపకల్పనకు కసరత్తు

● వచ్చే శాసనసభ సమావేశాల్లో బిల్లు

● మహిళలకు స్టాంప్ డ్యూటి తగ్గించే ఆలోచన

● పాత అపార్ట్ మెంట్‌లకు స్టాంప్ డ్యూటి వెసులుబాటు

● ముఖ్యమంత్రి తో చర్చించి తుది నిర్ణయం

**సి కె న్యూస్ ప్రతినిధి:** ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించకుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని భారతీయ స్టాంపు చట్టం 1899ను అనుసరించి తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయించినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు.

ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్. లోకేష్ కుమార్, న్యాయవ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు.

భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి భారత ప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై భారత ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు.


ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ..

2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్దత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు.

సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్ధంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యదయం కోసం ఎన్నో చర్యలు చేపడుతోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.



# సత్తా చాటిన రాములు నాయక్ యూనియన్

● సమీప ప్రత్యర్థి యూనియన్ పై 119 ఓట్ల మెజారిటీ తో నాలగో సారి గెలిచిన మాజీ ఏఎంఎల్సీ రాములు నాయక్



**సి కె న్యూస్ ప్రతినిధి:** బొల్లారం మున్సిపాలిటీ లోని హర్టెక్స్ పరిశ్రమ గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ప్రత్యర్థి యూనియన్ పై రాములు నాయక్ 119 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. పరిశ్రమ యూనియన్ ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యర్థి నరసింహారెడ్డి పై 119 ఓట్ల తో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 617 ఓట్లు పోల్ అవగా రములు నాయక్ కి 337 ఓట్లు రాగా, నరసింహారెడ్డికి 218, బి.ఎం.ఎస్'కి 60 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మరియు వి.వరప్రసాద్ రెడ్డి హర్టెక్స్ కంపెనీ విజయంతో కార్మికులు వజయోత్సవ సంబరాలు జరుపుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం రములు నాయక్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసమే అహర్నిశలు పనిచేస్తుందని ఈ విజయం కార్మికులకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి , మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ నాయకులు దిననాథ్ , శ్రీమన్నారాయణ , రాజారామ్ , జనరల్ సెక్రటరీ లక్కన్ సింగ్ , కార్మిక నాయకులు ఉద్యానంద్ , ధర్మేందర్ యాదవ్ , ఉమాకాంత్ యాదవ్ , తీవారీ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి
- ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -05:** రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు.

అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.

మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో నిమ్స్ తరహాలో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, నున్నా నాగేశ్వరరావు
- డాక్టర్ డే సందర్భంగా పలువురు డాక్టర్లకు మెమెంటో అందజేత...
- తిరిగి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు ఆగస్టు 2న...




**సి కె న్యూస్ ప్రతినిధి:** మూడు రాష్ట్రాల నుంచి ఆరోగ్య చికిత్సలు కోసం వేలాదిమంది పేదలు ఖమ్మం వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యం కోసం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో నూతన హాస్పిటల్ నిర్మించాలని ఖమ్మం ప్రముఖ వైద్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సి పి యం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సి పి యం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బి వి కె కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మంచికంటి హాల్ లో శనివారం జరిగిన ఉచిత మెడికల్ క్యాంపుకు వందలాది మంది పేషెంట్లు వచ్చారు. బిపి, షుగర్, చెవి ముక్కు,గొంతు, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, మరియు నున్నా నాగేశ్వరరావు , మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతి నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహించడం నమ్మకమైన, నాణ్యతకు చిరునామాగా ఈ మెడికల్ క్యాంపు మారింది అని కొనియాడారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పోస్ట్ లు చాలా ఖాళీగా వున్నాయని, గుండె పరీక్షలు నిర్వహించడానికి ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య రంగంలో నూతన ఆవిష్కరణలు వేగంగా అభివృద్ధి చెందాయి అని ఈ నేపథ్యంలో నిమ్స్ తరహాలో హాస్పటల్ ను ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ఐ సి యు బెడ్లు సంఖ్య ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చాలా తక్కువగా వున్నాయని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బెడ్స్ లేక ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వివిధ రాష్ట్రాల నుంచి, వివిధ జిల్లాల నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి రోజూ వేలాది మంది పేషెంట్లు వస్తున్నారని, సౌకర్యాలు మరింత పెరిగేలా వైద్య సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, మారిన ఆహారపు అలవాట్లు, బిజీ జీవనశైలితో ఎన్నో వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు , రాబోయే కాలంలో మరింతగా ఆధునిక వైద్య సౌకర్యాలు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా కల్పిస్తామని వారు తెలిపారు. డాక్టర్ డే సందర్భంగా మెడికల్ క్యాంపు కు ప్రతి నెల నెలా తప్పకుండా టైం ఇస్తున్న ప్రముఖ డాక్టర్లు సి. భారవి, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల. రంగారావు, జి. రాజేష్ వెంకటేశ్వర్లు, భాస్కర్, రమణా రెడ్డి తదితర డాక్టర్లకు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనువాసురావు, బి వి కె మేనేజర్ వై. శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నరసింహారావు, సుధాకర్ , శివనారాయణ, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, జె వెంకన్న బాబు, పి వాసు, అఫ్జల్ , పి. కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం




- సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా
- కొత్తగూడెం శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు

**సి కె న్యూస్ ప్రతినిధి:** పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని సిపిఐ నగర కార్యదర్శి ఎస్ కె జానిమియా తెలిపారు. శనివారం ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ కార్యాలయంలో 14, 15 డివిజన్ కొత్తగూడెం సిపిఐ మహాసభ జంగాల వలరాజు, చింతకాయల లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ఎస్కె జానిమియా -ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటాలు సాగించి పేదల పక్షపాతిగా నిలిచిందన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఖమ్మం కార్పోరేషన్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని ఆయన కోరారు. డివిజన్లలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకన్న, రావుల సంజీవరావు, కోలా ఎల్లయ్య, రాపోలు ఏడుకొండలు, మేడా చిన్ని, భూమా రామ్మూర్తి, లక్కా వీరయ్య, ఎస్కె రజబీ, దుగ్యాల వెంకన్న, పొట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెం శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు :
మహాసభలను పురస్కరించుకుని ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం సిపిఐ శాఖ కార్యదర్శిగా రావుల హన్మంతరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రావుల హన్మంతరావుతో పాటు -సహాయ కార్యదర్శులుగా మాకనబోయిన నాగేశ్వరరావు, పకీర్ సాహెబ్ తో పాటు 21 మందితో కౌన్సిల్లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రావుల హన్మంతరావు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కొత్తగూడెం శాఖ పరిధిలోని ప్రాంతాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు. -టిఎన్ఎస్ఎఫ్




**సి కె న్యూస్ ప్రతినిధి:** టిఎన్ఎస్ఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరించిన టిడిపి జిల్లా నాయకులు -కేతినేని హరిశ్చంద్ర.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే శరణ్యమని ప్రస్తుతం విద్యారంగం సమస్యలపై విద్యార్థుల పక్షాన టీఎన్ఎస్ఎఫ్ ముందుండి పోరాడాలని టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరిశ్చంద్ర పిలుపునిచ్చారు.

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టి.ఎన్.ఎస్.ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కన్నేటి పృథ్వి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆయన

మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ విద్యార్థి విభాగం తెలుగు నాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ (టి.ఎన్.ఎస్.ఎఫ్) చంద్రబాబు నాయుడు స్థాపించిన నాటి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిందని అదేవిధంగా రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం అదేవిధంగా వారి హక్కుల కోసం పలు ఉద్యమాలు నిర్వహించిందని ఆయన అన్నారు.

రాష్ట్రం ఒక విజ్ఞాన సమాజంగా ఉండాలని పేద బడుగు బలహీన వర్గాల బిడ్డలకు విద్యా ఫలాలు అందితేనే ఆ రాష్ట్రం ఆ దేశం
తేజోవంతంగా ఉంటుందని, నాడు చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రంలో యాంత్రిక విద్యకు అదే విధంగా విద్యారంగానికి పెద్దపీట వేశారని నాడు ఆయన చేసిన కృషివల్లనే హైదరాబాద్ భాగ్యనగరానికి పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలు వచ్చాయని నాడు చంద్రబాబు నాయుడు వేసిన బీజాలు నేడు మహావృక్షంగా మారి హైదరాబాద్ కు ఆదాయాన్ని తీసుకొని వస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుత విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థులకు మేలు జరిగే విధాన తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) పనిచేయాలని ఆయన టిఎన్ఎస్ఎఫ్ నేతలకు సూచించారు.

ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కన్నేటి పృథ్వి మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొని ఉన్న విద్యారంగ సమస్యలు మరియు ప్రభుత్వ ఎస్సీ,ఎస్టీ,బీసీ హాస్టల్ లో కనీసం మౌలిక సదుపాయాలు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలోఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని విదేశీ విద్యకు ప్రభుత్వం నిధులు సమకూర్చాలని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్రంలో నిరుద్యోగాన్ని పారదోలే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఖమ్మం జిల్లాకు జనరల్ యూనివర్సిటీ కావాలని దశలవారీగా ఆందోళనకు తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ టిఎన్ఎస్ఎఫ్ సిద్ధమవుతుందని దీనిలో భాగంగానే ఈనెల 19వ తేదీన తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు కేతినేని హరిశ్చంద్ర, మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్, నాగండ్ల లక్ష్మణ్, చింత నిప్పు నాగేశ్వరరావు, టీఎన్ఎస్ఎఫ్ నేతలు
తేజ, హరిహరన్, వీరన్న, అర్జున్, లక్ష్మణ్, కార్తీక్, రాజు, రాము, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అలర్ట్

కాల్వవొడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుమతిస్తున్నామని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. వంతెన కింద చాప్టా రోడ్డు పై జరుగుతున్న మరమ్మతుల అనంతరం తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షుడు ను కలిసిన నెల్లూరి

# రామచంద్రరావును సన్మానించిన జిల్లా నేతలు

- జిల్లాలో పార్టీ బలోపేతంపై సూచనలు



**సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ భేటీ సందర్భంగా పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తిని పెంచడం, గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత ఆదరణను సంపాదించడం, యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే అంశాలపై ఇద్దరు నేతలు మంతనాలు జరిపారు.

నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత చొరవగా, ప్రజలకు చేరువ అయ్యే విధంగా నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. ఖమ్మం జిల్లా బీజేపీ కూడా అదే దిశగా కృషి చేస్తుందని కోటేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ సమావేశం సందర్భంగా నాయకులు పార్టీ ఐక్యత, గడ్డపై బలపడే అంశాలను చర్చించినట్టు సమాచారం. పార్టీ లోపల విభేదాలు ఉండకూడదని, నూతన శక్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు సూచించారు. పార్టీలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని కోరారు.

ఖమ్మం జిల్లాలో బీజేపీకి మరింత బలం చేకూర్చేందుకు కార్యాచరణ రూపకల్పన చేసేందుకు రాష్ట్ర నేతలతో సమన్వయం కొనసాగుతుందని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , సన్నే ఉదయ ప్రతాప్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మికుల పట్ల పాలకుల వివక్ష

- పేదలకు భరోసా ఇవ్వాలి
- వ్య.కా.స జిల్లా కార్యదర్శి కర్ణకుమార్




**సి కె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం వ్యవసాయ కూలీల పట్ల పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ ఆరోపించారు. కలిసి రాని కాలం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా కమిటీ సమావేశం గిరిప్రసాద్ భవన్లో జరిగింది. జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కర్ణకుమార్ మాట్లాడుతూ కేంద్రం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నిస్తుందని అందుకే వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివేస్తుందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే వారి కోసం రూపొందించిన జాతీయ ఉపాధి హామీ పథకానికి తూట్లు పోడుస్తుందని కర్ణకుమార్ ఆరోపించారు. పని దినాలు తగ్గించడంతో పాటు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి భవిష్యత్తులో ఈ పథకాన్ని రద్దు చేసేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ పథకాన్ని కొనసాగిస్తూ నిధుల కేటాయింపు పెంచి రోజు రూ. 800 కూలీ గిట్టుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని -నిలబెట్టుకోవాలని కర్ణకుమార్ కోరారు. ఆరు హామీల అమలు చేయడంతో పాటు రైతు భరోసా రీతిలో ఇందిరమ్మ భరోసా క్రింద ప్రతి కుటుంబానికి రూ. 12వేలు బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో పగిడిపల్లి ఏసు, పిట్టల రాంబాబు, -మేళ్లచెరువు వీరబాబు, బత్తిని సీతారాములు, బానోత్ చీనా, గోగుల ఆది, అయోధ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలి.



దేవనకొండ సి కే న్యూస్ పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలని వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రధానితో జరిగిన విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసారావు లు డిమాండ్ చేశారు. దేవనకొండ క్రాస్ రోడ్డు టర్నింగ్ నందు రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్తు సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్ల రూపాయలు భారం ప్రజలపై మోపిందన్నారు. అంతేగాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వై. కండప్ప,సి. కృష్ణ,రవి,ఎమ్. రామాంజనేయులుఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్ సిపిఐ మండల నాయకులు వీరస్వామి రఫీ మహేష్ రషీద్ మద్దిలేటి హనుమప్ప వెంకటరాముడు ఆటో హమాలి యూనియన్ నాయకులు మురళి భాష నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





నర్సంపేట: సి కే న్యూస్ భారత ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు పుట్టినరోజు సందర్భంగా వరంగల్ జిల్లా బిఆర్టీయు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్టీయు రాష్ట్ర నాయకురాలు నల్ల భారతి,జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు లు మాట్లాడుతూ కార్మిక పక్షపాతిగా నిరంతరం ఉంటూ కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ జన్మదిన వేడుకలను కార్మికుల సమక్షంలో తెలపడం సంతోషకరమని వారు ఆయురారోగ్యాలతో ఉండి నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ సంఘం పట్టణ అధ్యక్షులు రుద్రారపు పైడయ్య,మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు మాదాసి సారయ్య నాయకులు గజ్జల మహేందర్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన చెలిమిళ్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పెబ్బేర్ సి కే న్యూస్ :పెబ్బేర్ మున్సిపాలిటీ చెలిమిలలో గ్రామంలో శనివారంరోజుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదింటి కల సహకారం చేసే దిశగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ల 6వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిళ్ల 6వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామన్ గౌడ్ ,ఇన్చార్జి ధూపం సర్వేశ్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి, ముగ్గు పోసి పని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ ఇన్చార్జి నాయకులు మేకల కాశన్న ఎన్. కురుమూర్తి శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా.. స్పందన కరువు


3/17/25, 11:35 AM

Prajavani Acknowledgement Receipt

Name:P.Madhusudhan Rao
Mobile No. : 9959124349
Address:Madhapuram,Madhapuram,Madhapuram
Village:MADHAPURAM
Mandal:MUDIGONDA
Grievance Subject:Requests

Your Grievance is Registered vide Registration no.KH025/E/2025/00002 On17-03-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to Planing Department

PRAJAVANI
Collector's Office Khammam.
Dt: 17/03/2025 Forwarded to
CPO, Khammam
For necessary action.




- మూడు నెలలు గడిచినా పరిష్కారం నిల్

సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ కు తమ గోడు వెల్లపోసుకుంటే ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు కోటి ఆశలతో ప్రజావాణి కి వస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఆయా విభాగాల అధికారులు అంతగా చొరవ చూపడం లేదు. ఫలితంగా బాధితుల బాధలు తీర్చే నాధుడే కరువయ్యాడు.

**మూడు నెలలు గడిచిన స్పందన లేదు**

ముదిగొండ మండలం మాదాపురం గ్రామానికి చెందిన పడిశాల మధుసూదన్ రావు 2023 సంవత్సరం అక్టోబర్ నెలలో సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేశాడు. నేటి వరకు దానికి సంబంధించిన బిల్లు విడుదల కాలేదు. ఇదేమిటని ఆరా తీసేందుకు పలుమార్లు సంబంధిత కార్యాలయానికి మధుసూదన్ రావు వెళ్లగా అధికారుల నుండి సరైన సమాధానం రాలేదు. దీంతో విసిగి వేసారిన బాధితుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని అడిగాడు. అయినప్పటికీ అధికారులు సరియైన సమాచారం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. దీనిపై మరింత సమగ్రంగా లోతుగా వివరాలు సేకరించగా అసలు ఆ వర్కు ఇంకా స్టార్ట్ చేయని జాబితాలో అధికారులు చేర్చారు. ఇది పంచాయతీరాజ్ అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. పని పూర్తి చేసి మూడేళ్లు గడిచినప్పటికీ అసలు పని స్టార్ట్ కాలేదు అని చూపించడం, ఇదేమని ప్రశ్నించిన బాధితుడిని పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తూ కార్యాలయం చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని బాధితులు పేర్కొన్నాడు. దీంతో మరింత మనోవేదనకు గురైన మధుసూదన్ రావు 2025 మార్చి నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణిలో సమస్యపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయానికి ఫిర్యాదును పరిశీలించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడిచినప్పటికీ నేటికీ మధుసూదన్ రావుకు న్యాయం జరగలేదు. స్వయంగా జిల్లా ప్రజావాణిలోనే ఫిర్యాదు చేసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలోకి బాధితుడు చేరుకున్నాడు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిగతులు తెలుసుకొని మధుసూదన్ రావు లాంటి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పని పూర్తయినప్పటికీ అసలు పనే ప్రారంభించలేదని జాబితాలో చేర్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మె




- మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయండి
- మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి

సి కె న్యూస్ ప్రతినిధి:మోదీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఈరోజు శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణువర్ధన్, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, ఎఏ.ఐ.టి.యూ.సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఏ.ఐ.టీ.యూ.సీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, బి.ఆర్.టి.యు జిల్లా నాయకులు యం.డి.వై.పాషా, ఐ.ఎన్. టి.యు.సి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు యం. జయరాజు మాట్లాడుతూ. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. మోడీ పాలనలో గత 10 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివిధ రంగాల్లో కార్మికుల హక్కుల కోసం వారికి అండగా నిలిచేందుకు యూనియన్లు పెట్టుకునే హక్కును బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ. 26,000/-లు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 9న జరిగే సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జినక శ్రీను, నగర కార్యదర్శి దొడ్డ నర్సింహారావు, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు నగర నాయకులు తూరిగంటి వెంకటేశ్వర్లు, ఏ.ఐ.టి.యు.సి నగర నాయకులు నాగమణి, టి.యు.సి.ఐ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ధర్మయ్య, యూగేందర్,రవి, నర్సయ్య, రాధ, ఐ.ఎన్.టి.యూ.సి మున్సిపల్ కార్మిక సంఘం నగర నాయకులు సుజాత, హేమలత, బి.ఆర్.టి.యు నగర నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ఎమ్మిగనూరు ను చూద్దాం......

- ప్లాస్టిక్ పై ప్రజలందరూ అవగాహనతో కలిగి ఉండాలి...
- మటన్, చికెన్ లలో వాడే హానికర రసాయనాలు వాడరాదు..
- సకాలంలో పన్నులు చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడండి...
- ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి.



ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ ప్లాస్టిక్ రహిత ఎమ్మిగనూరు ను చూద్దామని ఎమ్మిగనూరు మున్సిపల్ కమీషనర్ ఎన్. గంగిరెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయం లో మీడియా తో మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో మనము, మన భావితరాలు మనుగడ సాగించాలంటే ప్లాస్టిక్ రహిత ఎమ్మిగనూరు ను చూడాలని, ప్రజలు తమ వంతు సహకారం అందించినప్పుడే సాధ్యం అవుతుందని, అందుకే ప్లాస్టిక్ పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ వాడకుండా జ్యుట్ బ్యాగ్ లు, సంచులు వాడాలని, ఎక్కడా కూడా 120 మైక్రాన్ లోపుల ఉండే ప్లాస్టిక్ ను పూర్తిగా బ్యాన్ చేశామని తెలిపారు. అలాగే వివిధ హొటళ్ళ లో మటన్, చికెన్ లు బాగా కనిపించే విధంగా ఉండాలనే ఉద్దేశ్యం తో క్యాన్సర్ కారకాలైన హాని కలిగించే ఎర్రటి రంగును విపరీతంగా వాడుతున్నా రని, అటువంటివి వాడితే హొటల్ లైసెన్సు ను రద్దు చేస్తామని, చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీకి చెందిన ట్రేడ్ లైసెన్సు లు,ఫుడ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ఈ రెండు లైసెన్సు లు లేకుంటే తక్షణమే వాటిని రద్దు చేస్తామని తెలిపారు. వర్షాకాలం మొదలైనందుకు గాను ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న 77 కిలోమీటర్ల డ్రైనేజీ లను మేజర్, మైనర్, మీడియం అన్నిటిని కలిపి డీ శిల్టేషన్ పనులు చేస్తున్నామని తెలిపారు. అలాగే వర్షాకాలం ప్రారంభం కావడం తో దోమలు వృద్ధి కాకుండ ఒక టీమ్ ను తయారు చేసి,స్ప్రేయింగ్ యాక్టివిటీస్ బాగా చేయిస్తున్నామన్నారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణానికి ఎమ్మెల్యే సహకారం తో పట్టణ ప్రజలకు వేసవి లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చేశామని,అందులో భాగంగా పట్టణ ప్రజలకు మంచి తాగునీటిని అందించే విధంగా ఫోర్ట్ ఫైడ్ చేసి, క్లోరినేషన్ చేసిన నీటినే అందిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలు తమ ఏరియాకు ఇంటింటికి మున్సిపాలిటీ బండి వచ్చినప్పుడు చెత్తను అందించాలని,క్లీన్ ఎమ్మిగనూరు, గ్రీన్ ఎమ్మిగనూరు కు సహకరించాలని పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరికైతే బహిరంగ స్థలం ఉందో ఆ స్థలం లో చెత్త వేస్తే ఆ స్థలం యజమానే క్లీన్ చేసుకుని,హద్దులు పాతుకుకోవాలని,అలా చేయని పక్షం లో మున్సిపాలిటీకి సంభందించిన స్థలం గా పరిగణలోకి తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్థి పన్ను,ఆధ్వర్టైజ్ మెంట్ పన్ను,ట్రేడ్ లైసెన్స్ పన్నులు గాని,ఇతర పన్నులు గాని సకాలంలో మున్సిపాలిటీకి చెల్లించి,మున్సిపల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# శుభం.. బాలినేని అదృష్టం పండింది ..!

ఔను.. ఒంగోలు రాజకీయ నాయకుల్లో ఇదే చర్చ సాగుతోంది. ఏ ఇద్దరు కలుసుకున్నా.. బాలినేని అదృ ష్టం పండిందనే చెబుతున్నారు. ప్రస్తుతం జనసేనలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డికి.. ఆ పార్టీ అధినేత అభయం ప్రసాదించారని అంటున్నారు. త్వరలోనే ఆయనకు కీలకమైన శుభవార్త అందుతుందని చెబుతున్నారు. దీనిపైనే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం గత ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి బయటకు వచ్చిన బాలినేని జనసేనలో చేరారు.నేరుగా ఆయన జనసేన నాయకులు నాగబాబు, పార్టీ చీఫ్ పవన్‌ను కలిసి.. ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమయంలో ఆయన ఎమ్మెల్సీసీటు కావాలని కోరారన్న ప్రచారం జరిగింది. అయితే.. ఇప్పటి వరకు నెరవేరలేదు. సుమారు 8 మాసాలుగా బాలినేని ఎదురు చూస్తున్నారు. కానీ.. దీనిపై క్లారిటీ రాలేదు. తాజాగా ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చిన పవన్ కల్యాణ్.. చివరి నిముషంలో బాలినేనిని ఆకాశానికి ఎత్తేశారు. ఆయనను తనకు అత్యంత ఆప్తుడిగా పేర్కొన్నారు.చాలా నిఖార్సయిన రాజకీయ నాయకుడిగా కూడా పవన్ ప్రశంసించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తనకు ఎంతో సాయం చేశారని.. బాలినేని గురించి పవన్ చెప్పడం గమనార్హం. అనంతరం.. ఇరువురు నాయకులు రెండు నిమిషాల పాటు.. ప్రత్యేకంగా చర్చించుకున్నారు. ఈ చర్చల తర్వాతే.. బాలినేని అదృష్టం పండిందన్న వాదన బయటకు వచ్చింది. అంటే.. దీనిని బట్టి.. త్వరలోనే బాలినేనికి ఎమ్మెల్సీ చాన్స్ దక్కే అవకాశం ఉంటుందన్న చర్చ జరుగుతోంది. అయితే.. దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.ఇదిలావుంటే.. స్థానికంగా బాలినేనిని వ్యతిరేకిస్తున్న జనసేన నాయకుడు కాశీనాథ్ సహా కొందరికి పవన్ కల్యాణ్.. పరోక్షంగానే బాలినేని వాల్యూ తెలిసేలా కామెంట్లు చేశారు. బాలినేని చాలా ముఖ్యనాయకుడని.. ఆయనతో తనకు ఎంతో పరిచయం ఉందని వ్యాఖ్యానించారు. తద్వారా.. ఇప్పటి వరకు బాలినేని విమర్శిస్తూ వచ్చిన నాయకులను పవన్ కంట్రోల్ చేసినట్టు అయింది. దీంతో ఇప్పటి వరకు పార్టీ మారినా.. పెద్దగా దూకుడు లేని బాలినేని ఇక నుంచి యాక్టివ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏదేమైనా.. పవన్ ప్రకాశం పర్యటన.. బాలినేనిని ఖుషీ చేసిందన్నది వాస్తవం.


# 3 ఇన్నింగ్స్ లు.. 300 పరుగులు.. ఆ పేస్ బౌలర్ పై దారుణ ట్రోలింగ్

ఇంగ్లండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో టీమ్ ఇండియా తరఫున యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్, కెప్టెన్ శుబ్ మన్ గిల్, సీనియర్ బ్యాట్స్ మన్ కేఎల్ రాహుల్ సెంచరీలతో దుమ్మురేపుతున్నారు. వీరితో పాటు మరో ఆటగాడు కూడా 'సెంచరీలు' చేస్తున్నాడు.. కానీ, అది బ్యాట్ తో కాదు.. బంతితో.. మంచి పేస్ తో పాటు ఎత్తు ఉన్న అతడు ఇంగ్లండ్ పిచ్ లపై బౌన్స్ రాబట్టి వికెట్లు తీస్తాడని తుది జట్టులోకి తీసుకుంటే తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. వికెట్లు తీయడం అటుంచి.. టి20ల స్థాయిలో పరుగులు ఇచ్చేస్తున్నాడు. అతడు బంతి అందుకుంటే ప్రత్యర్థి బ్యాట్స్ మెన్ కు పండుగే అన్నట్లు ఉంది పరిస్థితి. ఇటీవలి ఐపీఎల్ లో ప్రసిద్ధ్ క్రిష్ణ టాప్ వికెట్ టేకర్. మొత్తం 25 వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకున్నాడు. ఆ ప్రదర్శనతోనే అతడిని ఇంగ్లండ్ తీసుకెళ్తే దారుణంగా విఫలం అవుతున్నాడు. తొలి టెస్టులో ఏకంగా రెండు ఇన్నింగ్స్ లో కలిపి 220 పరుగులు ఇచ్చేశాడు. ఐదు వికెట్లు తీశాడన్న మాటే కానీ.. ఇంగ్లండ్ చేసిన మొత్తం 838 పరుగుల్లో 25 శాతం ప్రసిద్ధ్ వే అయితే ఎలా?ఇక రెండో టెస్టులోనూ ప్రసిద్ధ్ పూర్తిగా గాడి తప్పాడు. పిచ్ నుంచి సహకారం లేదనే సంగతి వాస్తవమే. కానీ, పరుగులు ఇవ్వకుండా బ్యాట్స్ మెన్ ను కట్టడి చేయడమూ ముఖ్యమే కదా..? ఈ టెస్టులో ఏకంగా 13 ఓవర్లలో 72 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేదు. షార్ట్ పిచ్ బంతుల వ్యూహం పనిచేయకపోవడంతో ప్రసిద్ధ్ ను ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ ఉతికి ఆరేశాడు. అసలు స్మిత్ సెంచరీకి ప్రసిద్ధ్ బౌలింగే కారణమని సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడుస్తోంది.ఓవైపు ఎడమచేతివాటంతో పాటు స్వింగ్ బౌలర్ అయిన అర్షదీప్ సింగ్ ను కాదని ప్రసిద్ధ్ ను ఆడిస్తున్నా.. అతడు తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. దీంతో నెటిజన్లు ఓ ఆట ఆడుకుంటున్నారు. "ప్రసిద్ధ్ కంటే.. 35 ఏళ్ల భువనేశ్వర్ మంచిగా బౌలింగ్ చేస్తున్నాడు. అతడు స్వింగ్ బౌలర్ కూడా. ఇంగ్లండ్ లో వికెట్లు తీయగలడు" అని ఒకరు... "ఇదేం సెలక్షన్? ప్రసిద్ధ్ ఓవర్ కు 6 బౌండరీలు ఇస్తున్నాడు. అర్షదీప్ డరెస్సింగ్ రూమ్ లో ఉన్నాడు. ప్రసిద్ధ్ మ్యాచ్ లు ఆడుతున్నాడు" అని మరొకరు దుమ్మెత్తిపోశారు. "విరాట్ కోహ్లి కాదు.. ప్రసిద్ధ్ క్రిష్ణ రన్ మెషిన్. భారత్ తరఫున హారిస్ రవూఫ్ (భారీగా పరుగులిచ్చే పాక్ పేసర్)" అని ఇంకొకరు ఎద్దేవా చేశారు. ప్రసిద్ధ్ కు రిటర్న్ టికెట్ బుక్ చేయండి.. బిజినెస్ క్లాస్ టికెట్ కొనిస్తా అని మరో అభిమాని ప్రపోజ్ చేశాడు.

# చిన్నమ్మ కోసం చంద్రబాబు చక్రం తిప్పుతారా ..!

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అంటారు. అలానే.. చంద్రబాబు కుటుంబాని కి.. దగ్గుబాటి కుటుంబానికి మధ్య రాజకీయ వైరుధ్యాలు ఒకప్పుడు ఉన్నా.. ఇప్పుడు దాదాపు సమసిపోయా యన్న భావన అయితే ఉంది. ఒకప్పుడు ఆ ఇంటిపై కాకి.. ఈ ఇంటిపై వాలని విధంగా రాజకీయాలు చేసుకున్నారు. పరస్పర వైరుధ్యంగా రాజకీయాలు చేసుకున్నారు. కానీ, గత కొన్నాళ్లుగా ఈ రెండు కుటుంబాలు కలిసిపోయిన పరిస్థితి కనిపిస్తోంది.ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షురాలు రేసులో ఉన్నారని భావిస్తున్న రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విషయంలో చంద్రబాబు చక్రం తిప్పుతారా? అనే చర్చ తెరమీదికి వచ్చింది. ప్రస్తుతం ఈ విషయం కూటమి పార్టీల్లోనూ చర్చగా మారింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడుగాఉన్న జేపీ నడ్డా .. ఈ నెల ఆఖరులో ఆ పదవిని వదులుకోనున్నారు. ప్రస్తుతం దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్షులను మారుస్తోంది. వీరి ఎంపిక పూర్తయిన దరిమిలా వెంటనే జాతీయ నాయకత్వంపై దృష్టి పెట్టనుంది.ఈ దఫా దక్షిణాది నుంచి జాతీయ అధ్యక్ష పదవికి నాయకులను ఎంపిక చేయాలని నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. ఉత్తరాదిలో ఓటు బ్యాంకు తగ్గుతున్న నేపథ్యంలో బీజేపీ దక్షిణాదిపై ఎక్కువగా ఆశలు పెట్టుకుంది. పైగా.. దక్షిణాదిలోనూ ఎక్కువ మంది మిత్రులు ఉన్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదికి చెందిన వారిని పార్టీ చీఫ్‌లుగా తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే దగ్గుబాటి పురందేశ్వరి, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, వానతి శ్రీనివాసన్‌ల పేర్లు వినిపిస్తున్నాయి.ఈ ముగ్గురిలో ఎక్కువగా అవకాశం దగ్గుబాటికే ఉందన్న చర్చ కూడా ఉంది. దీనికి కారణం.. కూటమిలో మిత్ర పక్షంగా ఉన్న టీడీపీ అధినేత చక్రం తిప్పే అవకాశంఉందని సమాచారం. వాస్తవానికి బీజేపీ వ్యవహారమే అయినా.. చంద్రబాబు చెబితే.. కేంద్రంలోని వారు కూడా వింటారన్న వాదన ఉంది. గతంలోనూ రెండు మూడు సార్లుఇలానే జరిగిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు చిన్నమ్మకు కూడా.. చంద్రబాబు చక్రం తిప్పే అవకాశం లేకపోలేదని.. కొందరు అభిప్రాయపడుతున్నారు.
మెకు కూడా బీజేపీలో మంచి పలుకుబడి ఉండడం.. ఏపీలో కూటమి కట్టడంలోనూ.. అధికారంలోకి తీసుకురావడంలోనూ కీలకం గా వ్యవహరించిన నేపథ్యంలో బీజేపీ సంతృప్తిగానే ఉంది. సో.. ఈ పరిణామాలన్నీ కలిసి వచ్చి.. పురందేశ్వరికి పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 'అతి' కూడా మంచిది కాదేమో బాబూ.. !



ఎప్పుడూ మంచిది కాదు. అది రాజకీయాలైనా, వ్యక్తిగతమైన, కుటుంబ సంబంధాలైన అతిగా వ్యవహరించిన, అతిగా మా ట్లాడిన, అతిగా విమర్శించిన.. ఎప్పటికీ అది ప్రమాదకరమైన సంకేతాలనే ఇస్తుంది. అతిగా విమర్శించి, అతిగా తిట్టిపోసిన నాయకులు తర్వాత కాలంలో రాజకీయంగా పుంజుకున్నారనేది అందరికీ తెలిసిందే. ఉదాహరణకు ప్రధాన మంత్రిగా ఉన్న నరేంద్ర మోడీని 2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ప్రచారం చేసింది. ఆయనను సంఘ విద్రోహ శక్తిగా.. మతాల మధ్య చిచ్చుపెట్టే నాయకుడిగా.. ముస్లిం మైనారిటీలకు వ్యతిరేక వ్యక్తిగా కూడా దేశవ్యాప్తంగా ప్రచారం చేసింది. కానీ ఇదే వ్యతిరేక ప్రచారం.. నరేంద్ర మోడీ పట్ల ప్రజల్లో చర్చకు వచ్చేలాగా చేసింది. తర్వాత కాలంలో ఆయన ప్రధాని కావడానికి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యతిరేక ప్రచారం ఒక కారణమనేది రాజకీయ విశ్లేషకులు చెబుతారు. ఆయన ఒక్కడే కాదు కేసీఆర్ను కూడా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఉన్నప్పుడు తీవ్ర స్థాయిలో అసెంబ్లీలోను బయట కూడా విమర్శలు గుప్పించేవారు. - మీ వల్ల ఏం జరుగుతుంది. మీరు ఏం సాధిస్తారు - అని వైయస్ అడిగిన ప్రశ్నలు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ప్రచారంలోకి వచ్చాయి. ఆ తర్వాత బహిరంగ సభలో కూడా కేసీఆర్ వల్ల ఏమీ కాదని చెప్పుకొచ్చారు. ఇలా కేసీఆర్ ను ఒక విలన్ గా, ఒక రాజకీయ అసమర్థుడిగా చేసిన ప్రచారం.. తర్వాత కాలంలో ఆయనను ప్రజల్లో మరింత రాటు తేలే నాయకుడిగా మార్చాయి. అంటే అతిగా ప్రచారం చేయటం అనేది ఆనాడైనా.. ఏనాడైనా రాజకీయాల్లో మంచిది కాదు. ఇక ప్రస్తుత విషయానికి వస్తే జగన్ ను మరింతగా టార్గెట్ చేస్తూ చంద్రబాబు చేస్తున్న వ్యాఖ్యలు అంత మంచిది కాదనే అభిప్రాయం టిడిపి నాయకులు మధ్య వినిపిస్తోంది. సీనియర్ నాయకుల నుంచి జూనియర్ నాయకుల వరకు కూడా జగన్‌ను అనవసరంగా మనం ఎక్కువగా టార్గెట్ చేస్తున్నామేమో అని వ్యాఖ్యానిస్తున్నారు.ఇటీవల జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు.. ఇదే అభిప్రాయాన్ని చంద్రబాబు ముందు చెప్పుకొచ్చారు. మనం అనవసరంగా జగన్ను టార్గెట్ చేయడం వల్ల ఆయనపై ప్రజల్లో నిరంతరం చర్చకు వచ్చేలాగా చేస్తున్నామేమో అన్న సందేహాలను వ్యక్తం చేశారు. కానీ దీని విషయంలో చంద్రబాబు చాలా తీవ్రంగా స్పందించారు. %--%నాకు తెలియదా? మీరా నాకు చెప్పేది? నేను తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. మీరు ఒక్కసారి గెలిచారు. మీరు నాకు పాఠాలు చెబుతారా?%--% అంటూ చంద్రబాబు సీరియస్ అయ్యారు. కానీ వారు చెప్పిన దాంట్లో ఒకంత వాస్తవం అయితే లేకపోలేదు.

ఎందుకంటే అతిగా విమర్శిస్తూ పోతే జగన్‌ను విలన్‌గా చూపిస్తూ పోతే ప్రజల్లో ఆయన పట్ల సానుకూలత, సానుభూతి పెరిగే అవకాశం లేకపోలేదు, ఇది రాజకీయాల్లో సహజంగా ఏర్పడేటటువంటి ఒక ప్రక్రియ. గతంలో జగన్ కూడా పవన్ కళ్యాణ్ ను పదేపదే విమర్శించడం వల్ల కాపులంతా ఏకమయ్యే పరిస్థితిని తీసుకువచ్చారు. ఇది ఆయనకు ఎంత మేలు చేసిందో ఎంత కీడు చేసిందో అందరికీ తెలిసిందే. అదే విధంగా చంద్రబాబును ఇక జైలుకే పరిమితం చేయాలి అని ఊహించి ఆయనను ఇబ్బంది పెట్టిన తీరు, అసలు టిడిపి లేకుండా చేయాలి.. మనమే 30 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలి.. అనే విధంగా వ్యవహరించిన విధానం వంటివి కూడా జగన్ను తీవ్ర స్థాయిలో ఇరకాటంలోకి నెట్టి చివరకు ఏం చేశాయి అనేది అందరికీ అర్థమైంది.
ఇంత పరిస్థితి టిడిపికి రాకపోయినా ఇప్పుడు జనంలో జగన్ గురించి చర్చ వచ్చేలాగా చంద్రబాబు పదేపదే ఆయనను టార్గెట్ చేయడం మంచిది కాదన్నది పార్టీ నాయకులు సూచిస్తున్న మాట. అవకాశం, అవసరం, సందర్భాన్ని బట్టి ప్రతిపక్షాన్ని విమర్శించడం వరకు తప్పు లేదని, కానీ ప్రతి విషయంలోను జగన్‌ను టార్గెట్ చేయటం ప్రతి విషయాన్ని ఆయనకు ముడిపెట్టి విమర్శించడం వల్ల కొత్తగా వచ్చే లాభం ఏమీ లేదని అంటున్నారు. మరి ఈ విషయంలో చంద్రబాబు ఏ వ్యూహంతో ఉన్నారు అనేది తెలియాల్సి ఉంది.

# పాకిస్తాన్ కి మైక్రోసాఫ్ట్ గుడ్ బై.. రోడ్డు మీదకు వచ్చిన పాకిస్తాన్ సాఫ్ట్ వేర్ ఇంజినీర్స్




ప్రపంచంలోని అతిపెద్ద సాంకేతిక సంస్థలలో ఒకటైన మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో తన 25 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు పలికింది. అధికారికంగా ప్రకటన రానప్పటికీ పాకిస్తాన్‌లోని మైక్రోసాఫ్ట్ సీఈవో జవాద్ రెహ్మాన్ "ఇది ఒక శకానికి ముగింపు" అని వ్యాఖ్యానించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నిర్ణయంతో అక్కడ పనిచేస్తున్న అనేక మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన చెందుతూ రోడ్డెక్కారు. వారి నిరాశ, అనిశ్చితి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. పాకిస్తాన్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు మైక్రోసాఫ్ట్ తమ కార్యకలాపాలను నిలిపివేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. తమ దేశ పరిస్థితులు సరిగా లేనందుకు తాము బాధ్యులమా అని ప్రశ్నిస్తున్నారు. ఈ పరిణామం ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

**25 ఏళ్ల సేవలకు ముగింపు**

మైక్రోసాఫ్ట్ పాకిస్తాన్‌లో 2000, మార్చి 7న తన కార్యకలాపాలను ప్రారంభించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా అనేక రంగాలలో కీలక సేవలందిస్తూ 'డిజిటల్ పాకిస్తాన్' కలను సాకారం చేయడానికి కృషి చేసింది. గ్రామీణ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ల ఏర్పాటు, విద్యాసంస్థలతో భాగస్వామ్యం, యువతకు సాంకేతిక శిక్షణ, చిన్న వ్యాపారాలకు సాంకేతిక మద్దతు వంటి అనేక మైలురాళ్లను అధిగమించింది.

**ఎందుకు నిష్క్రమణ?**

మైక్రోసాఫ్ట్ ఈ నిర్ణయానికి రావడానికి గల కారణాలపై స్పష్టమైన ప్రకటన వెలువడనప్పటికీ నిపుణుల అంచనాల ప్రకారం పాకిస్తాన్‌లోని రాజకీయ, ఆర్థిక అస్థిరతలే ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. తరచుగా మారుతున్న ప్రభుత్వాలతో స్థిరత్వం లేని రాజకీయ వాతావరణం నెలకొంది. భారీ పన్నుల భారంతో వ్యాపార కార్యకలాపాలపై అధిక పన్నులు గుదిబండగా మారాయి. కరెన్సీ విలువ క్షీణతతో దేశ కరెన్సీ విలువ నిరంతరం పడిపోవడం మైక్రోసాఫ్ట్ కు భారంగా మారింది. టెక్నాలజీ దిగుమతుల్లో ఆంక్షలు.. సాంకేతిక దిగుమతులపై పరిమితులు... పెట్టుబడులపై భద్రతా సందేహాలు.. విదేశీ పెట్టుబడులకు భద్రత లేదనే అంచనాలు... మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలకు పెద్ద దెబ్బగా మారాయి.

**ఆర్థిక సంక్షోభం తీవ్రత**

పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం తీవ్రస్థాయిలో ఉంది. 2024 ఆర్థిక సంవత్సరానికి పాకిస్తాన్ వాణిజ్య లోటు $24.4 బిలియన్లకు పెరిగింది. జూన్ 2025 నాటికి విదేశీ మారక నిల్వలు $11.5 బిలియన్లకు పడిపోయాయి. ఈ పరిస్థితి విదేశీ సంస్థల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతూ దేశానికి వచ్చే అవకాశాలను తగ్గించింది.

**పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడి ఆవేదన**

ఈ సందర్భంగా పాకిస్తాన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఆరిఫ్ అల్వీ స్పందిస్తూ "మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితికి పెద్ద దెబ్బ. రాజకీయ అస్థిరత వల్ల అవకాశాలు చేజారిపోతున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. 2022లో బిల్ గేట్స్‌తో తాను మాట్లాడినప్పుడు, పాకిస్తాన్‌లో పెట్టుబడులపై ఆసక్తి చూపారని ఆయన గుర్తు చేసుకున్నారు. సత్య నాదెళ్ల, అప్పటి ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో చర్చలు కూడా జరిగాయని, అయితే ఆ తర్వాత ప్రభుత్వ మార్పులు, అనిశ్చిత పరిస్థితులు మైక్రోసాఫ్ట్‌ను వియత్నాం వంటి ప్రత్యామ్నాయ దేశాల వైపు మళ్లించాయని వివరించారు.

**రోడ్డునపడ్డ ఇంజనీర్లు.. భవిష్యత్తు ప్రశ్నార్థకం**

మైక్రోసాఫ్ట్ నిష్క్రమణతో పాటు, పాకిస్తాన్‌లోని అనేక మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. ఈ కంపెనీలో పనిచేసిన ఇంజనీర్లు ఇప్పుడు తమ భవిష్యత్తు ఏమిటని ఆందోళనలో ఉన్నారు. రోడ్డున పడి ఆందోళనలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. దేశంలోని ఇతర టెక్ కంపెనీలు కూడా తమ వ్యాపార వ్యూహాలను పునరాలోచిస్తున్నాయని సమాచారం. ఒక ప్రఖ్యాత టెక్ దిగ్గజం ఒక దేశాన్ని విడిచి వెళితే, అది కేవలం వ్యాపారపరంగా మాత్రమే కాకుండా ఆ దేశ స్థిరత్వంపై, ప్రపంచ పెట్టుబడిదారుల నమ్మకంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మైక్రోసాఫ్ట్ నిష్క్రమణ పాకిస్తాన్‌కు ఒక గుణపాఠం. అయితే దీన్ని ఒక సవాలుగా స్వీకరించి, వ్యవస్థల పునర్నిర్మాణం వైపు అడుగులు వేయడం ఆ దేశానికి తక్షణ అవసరం.

# జగన్.. మీ ప్రత్యర్థి ఎవరో తేల్చుకున్నారా ..!



వైసీపీ అధినేత జగన్‌కు రాజకీయ ప్రత్యర్థి ఎవరు? అంటే.. తడుముకోకుండా.. చెప్పే మాట చంద్రబాబు!. ఇది వైసీపీ నాయకులే కాదు.. జగన్ కూడా ఇదే భావనతో ఉన్నారు. ఉంటున్నారు కూడా!. కానీ, చంద్రబా బు కంటే కూడా.. బలమైన ప్రత్యర్థి, జగన్‌ను ఓడించి తీరుతామని చెబుతున్న నాయకుడు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఈయనే అసలు సిసలు ప్రత్యర్థి.. అనడంలో సందేహం లేదు. అయితే.. ఈ విషయాన్ని వైసీపీ గ్రహించడంలో కొంత తాత్సారం చేస్తోందన్నది వాస్తవం. 2014కు ముందు జరిగిన పరిణామాలను గమనించినా.. తర్వాత జరిగిన పరిణామాలను గమనించినా వైసీ పీకి ప్రధాన ప్రత్యర్థి.. పార్టీ కాదు.. వ్యక్తే. ఆయనే పవన్ కల్యాణ్. 2014 ఎన్నికల్లో తాను పోటీ నుంచి దూరంగా ఉన్నా.. అప్పటి కూటమి.. బీజేపీ-టీడీపీలకు మద్దతు ఇవ్వడం ద్వారా తన అభిమాన గణాన్ని ఈ కూటమి వైపు నడిపించారన్నది వాస్తవం. దీంతో 2014లో దక్కాల్సిన అధికారం వైసీపీకి దక్కలేదు. ఇక, 2019 విషయానికి వస్తే.. ఇక్కడ కూడా పవనే జగన్‌కు ప్రత్యర్థి.
అయితే.. అప్పటి వ్యూహం మాత్రం కొంత మేరకు బెడిసి కొట్టింది. అప్పటి టీడీపీ-బీజేపీల మధ్య విభే దా లు రావడం.. ప్రజల్లో ప్రత్యేక హెూదాపై ఆశలు ఉండడం. అదేసమయంలో అవినీతి.. ఆరోపణలు కూడా ఎక్కువగా రావడంతో పవన్ చాలా తెలివిగా.. వేర్వేరుగా పోటీకి దిగారు. నిజానికి అప్పట్లో వేర్వేరుగా చేసిన సమయంలో బీజేపీ-టీడీపీ-జనసేనకు ఆశించిన మేరకు సీట్లు వచ్చినా.. తిరిగి చేతులుకలిపేవారు. కానీ.. గుండుగుత్తగా జనం వైసీపీకి మద్దతు పలికారు.
ఇక, 2024 ఎన్నికలకు వచ్చేసరికి నేరుగానే జగన్‌ను టార్గెట్‌చేసి అధికారం నుంచి దింపేస్తామని ప్రకటిం చిన విషయం తెలిసిందే. అదే జరిగింది. అంటే.. మొత్తంగా జగన్ రాజకీయాలను నిశితంగా గమనిస్తున్న నాయకుల్లో పవన్ ముందు వరుసలో ఉన్నారన్నది సందేహం లేదు. సో.. జగన్ రాజకీయ ప్రత్యర్థి కూడా ఆయనే. తాజాగా కూడా.. మరోసారి అధికారంలోకి ఎలా వస్తారో చూస్తామన్న సవాల్ విసరడం ద్వారా.. టీడీపీకంటే ఎక్కువగా వైసీపీని నిలువరించేందుకు పవన్ వ్యక్తిగతంగా ఎంత ప్రయత్నం చేయొచ్చే.. అర్థం అవుతుంది.రాజకీయాల్లో దీనిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఏ నాయకుడి ఇష్టం వారిది. అయితే.. ఒక యుద్ధానికి దిగినప్పుడు లేదా.. దిగుతున్నట్టు అసలు ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకోకుండా అడుగులు వేస్తే.. అది ప్రమాదకరం. సో.. ఇప్పటికైనా.. వైసీపీ అధినేత జగన్.. తన ప్రత్యర్థి ఎవరు? అనేది తెలుసుకుని అడుగు లు వేస్తే.. అందుకు తగిన విధంగా తన వ్యూహాన్ని మలుచుకుంటే తప్ప.. తిరిగి ఆయన భావిస్తున్నట్టు అధికారం దక్కడం అనేది జరగకపోవచ్చు.


# కేన్సర్ కు ప్రధాన కారకాలు ఇవే.. జాగ్రత్త!

### స్థూలకాయం, కుటుంబ చరిత్ర, నిశ్చల జీవనంతో రిస్క్

### పొగాకు నమలడం, పొగతాగడం ప్రమాదకరం

### డీజిల్ వాహనాల వ్యర్థాలు, అనారోగ్యకర ఆహారం పట్ల జాగ్రత్త

సమాజాన్ని పట్టి పీడిస్తున్న జబ్బులలో కేన్సర్ అత్యంత కీలకమైనది. ప్రతి ఒక్కరూ దీని గురించి మెరుగైన అవగాహనతో ఉండడం వల్ల, దీని బారిన పడకుండా చూసుకోవచ్చు. అసలు ఇది ఎందుకు వస్తోంది? అనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ, పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. 2025 నాటికి భారత్ ను కేన్సర్ పట్టి పీడిస్తుందంటూ 2022లో బీఎంసీ కేన్సర్ లో ప్రచురితమైన ఓ అధ్యయనం హెచ్చరించింది. భారతీయులకు ప్రధానంగా ఐదు రకాల కేన్సర్లు ముప్పుగా పరిణమించాయి. లంగ్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఈసోఫాజియస్ కేన్సర్, ఓరల్ కేన్సర్, స్టొమక్ కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వీటికి వైద్యులు చెబుతున్న కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.



**లంగ్ కేన్సర్**

సిగరెట్ల అలవాటు లంగ్ (ఊపిరితిత్తులు) కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంటోంది. మరి సిగరెట్ తాగని వారిలోనూ ఇటీవలి కాలంలో ఈ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆస్బెస్టాస్, ఆర్సెనిక్, సిలికా, డీజిల్ వాహనాలు విడుదల చేసే పొగ లంగ్ కేన్సర్ కు కారణమవుతున్న ఇతర ముఖ్య కారకాలు. కనుక వీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కుటుంబంలో కేన్సర్ చరిత్ర ఉంటే, వారసులకు కూడా వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. మొత్తం కేన్సర్ కేసుల్లో లంగ్ కేన్సర్ కేసులు 6 శాతంగా ఉంటున్నాయి.

**బ్రెస్ట్ కేన్సర్**

మన దేశంలో నమోదవుతున్న మొత్తం కేన్సర్ కేసుల్లో బ్రెస్ట్ కేన్సర్ కేసులు 13 శాతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన (పోస్ట్ మెనోపాజ్) మహిళల్లో దీని రిస్క్ ఎక్కువ. కానీ, యువతుల్లోనూ ఇది వెలుగు చూస్తోంది. వారసత్వంగా బీఆర్ సీఏ1, బీఆర్ సీఏ2 జీన్స్ మ్యుటేషన్ ఉన్న వారిలోనూ దీని రిస్క్ ఎక్కువ. అధిక బరువు, హార్మోన్ల రీప్లేస్ మెంట్ థెరపీ, శారీరకంగా కదలికల్లేని జీవనం దీనికి కారణమవుతున్నాయి.

**ఈసోఫాజియల్ కేన్సర్**

అన్న వాహికకు వచ్చేది ఇది. పొగాకు నమిలే అలవాటు, పొగతాగడం వల్ల దీని రిస్క్ ఎక్కువ ఉంటుంది. అచలేసియా అనే మెడికల్ కండీషన్ వల్ల కూడా ఇది వస్తుంది. అచలేసియా అనేది అన్న వాహిక కండరాలకు సంబంధించి సమస్య. అన్నవాహికలో నరాలు దెబ్బతినడం వల్ల కూడా అచలేసియా వస్తుంది. అనారోగ్యకర ఆహార సేవనం, స్థూలకాయం, కొన్ని రకాల ఆహార కెమికల్స్ కూడా దీనికి కారణమవుతాయి.

**ఓరల్ కేన్సర్**

గొంతులో వచ్చే కేన్సర్ కు ఎక్కువ శాతం పొగాకు నమిలే అలవాటే కారణంగా ఉంటోంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పీవీ) వల్ల కూడా ఓరల్ కేన్సర్ వస్తుందని ఇటీవలే అధ్యయనాలు గుర్తించారు. హెచ్ పీవీ అనేది స్త్రీలలో గర్భాశయ ముఖద్వార కేన్సర్ కు కారణమయ్యేది. నోటితో చేసే శృంగార పనులతో ఇది గొంతు కేన్సర్ కు దారితీస్తుంది. అల్ట్రావయలెట్ కిరణాలు, స్థూలకాయం వల్ల కూడా రావచ్చు.

**స్టొమక్ కేన్సర్**

గ్యాస్ట్రో ఈసోఫాజియల్ రిఫ్లక్స్ అనే సమస్య స్టొమక్ కేన్సర్ కు ప్రధాన కారణంగా ఉంది.ద

హెలికో బ్యాక్టర్ పైలోరి (హెచ్ పైలోరి) అనే బ్యాక్టీరియాతో వచ్చే ఇన్ఫెక్షన్ కూడా దీనికి కారణమవుతుంది. పొట్టలో పాలిప్స్ ఉన్నా, అవి కేన్సర్ కు దారితీయవచ్చు. అన్ని కేన్సర్లలోనూ స్థూలకాయం, నిశ్చల జీవనం, కుటుంబ చరిత్ర ప్రధాన కారణాలుగా ఉంటున్నాయి.

# శరీరంలో అత్యంత ముఖ్యమైన జాయింట్ ఇది.. దీని పట్ల జాగ్రత్త

### జీవిత కాలంలో 80 శాతం బరువును మోసే మోకీలు

### వృద్ధాప్యంలో మోకీలు శస్త్రచికిత్స వద్దనుకుంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలి

### నడక, ఈత, సైక్లింగ్ వ్యాయామాలకు పరిమితం కావాలి

మన శరీర బరువును మోసే అత్యంత ముఖ్యమైన కీలు.. మోకీలు. 15-20 ఏళ్ల క్రితంతో పోలిస్తే నేడు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఎందుకని అని విశ్లేషిస్తే ఎన్నో విషయాలు బోధపడతాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ మోకీలు పట్ల అశ్రద్ధ పనికిరాదని, దీన్ని జాగ్రత్తగా చూసుకుంటే వృద్ధాప్యంలో శస్త్రచికిత్సల అవసరం ఏర్పడదని నిపుణులు సూచిస్తున్నారు.



మన రోజువారీ జీవితంలో నడకతోపాటు, బరువులు మోయడం, ప్రతి కదలికలోనూ మోకీలు సేవలు కీలకంగా పనిచేస్తుంటాయి. మన జీవిత కాలంలో 80 శాతం బరువును మోకీలే మోస్తుంటుంది. మెట్లు ఎక్కడం, నడవడమే కాదు.. వంగినప్పుడు, జంప్ చేసినప్పుడు, డ్యాన్స్ చేసినప్పుడు, బరువులు ఎత్తినప్పుడు మోకీలు సేవలు కీలకంగా మారతాయని డాక్టర్ శ్రీరామ్ నెనే తెలిపారు.

మోకీలు ఆరోగ్యంగా ఉండేందుకు కొన్ని రకాల వ్యాయామాలు తప్పకుండా చేసుకోవాలి. ఈత కొట్టడం, నడవడం, సైకిల్ తొక్కడం ఇవన్నీ మేలు చేస్తాయి. ఫిజియోథెరపిస్ట్ ని ఒకసారి కలిస్తే నీ స్ట్రెంతెన్ ఎక్సర్ సైజ్ లను చేసి చూపిస్తారు. ఆ తర్వాత రోజువారీగా ఇంట్లోనే చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి యూట్యూబ్ లో వీడియోలు కూడా లభిస్తాయి.

బరువులు ఎత్తడం తదితర కఠిన వ్యాయామాలు చేయడానికి ముందు మోకాళ్ల గురించి ఒక్కసారి ఆలోచించాలి. ఒకేసారి అధిక బరువు వేయకుండా క్రమంగా పెంచుకుంటూ వెళ్లాలి. జాగింగ్, ఫుట్ బాల్ బాస్కెట్ బాల్ వంటి వాటికి దూరంగా ఉండాలి. వీటి కారణంగా మోకీలుకి గాయాలు అవుతాయి. బరువులు ఎత్తేటప్పుడు మోకాలికి బ్రేస్ వేసుకోవాలి.

ఇక మోకీలుపై అధిక బరువు పడకుండా ఉండాలంటే, శరీర బరువు పరిమితికి

మించి లేకుండా చూసుకోవాలి. సరైన పాదరక్షలు ధరించాలి. కనీసం గంటకు ఒకసారి అయినా లేచి రెండు నిమిషాలపాటు నడవాలి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## జగన్ నేతల పై ఆధారపడటం లేదా? అందుకే కొత్త స్ట్రాటజీకి దిగుతున్నారా?

వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేగం పెంచారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావడంతో ఇక జనంలోకి వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. అలాగే కొత్త నేతలకు కూడా అవకాశం కల్పించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయిన వారిని ఇక పార్టీలోకి తిరిగి తీసుకోకుండా వారి స్థానంలో యువనేతలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగానే నిన్న జరిగిన పార్టీ యువజన విభాగం నేతలతో జరిగిన సమావేశంలో మంచి నేతలను గుర్తించి పార్టీలోకి తీసుకు రావాలని అనడం కూడా అందులో భాగమేనని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటి వరకూ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిసింది.

**కొత్త తరం నేతలకు...**

వైసీపీ ఖచ్చితంగా ఈ సారి అధికారంలోకి వస్తుందని భావిస్తున్న జగన్ అందుకు అనుగుణంగా కార్యకర్తలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. యువజన విభాగాన్ని పటిష్టం చేయడంతో పాటు పార్టీ అనుబంధ విభాగాలను కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. కేసులకు భయపడి వెనుకంజ వేయవద్దని పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని భరోసా ఇస్తూ ఇక ఎఫెన్స్ లో వెళ్లేందుకు జగన్ నిర్ణయించుకుంటున్నట్లు తెలిసింది. అందుకే యువకులతో పాటు విద్యార్థి విభాగాన్ని కూడా బలోపేతం చేయడంతో పాటు మహిళ విభాగాన్ని కూడా మరింతగా శక్తిమంతం చేసి అధికార పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేయాలన్న యోచనలో ఉన్నారు.

**అనుబంధ సంఘాలను...**

త్వరలోనే వైఎస్ జగన్ వైసీపీ విద్యార్థి విభాగం, మహిళ విభాగం నేతలతో కూడా సమావేశం అయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరొక వైపు జగన్ తాను స్వయంగా సమస్యలపై జిల్లాలను పర్యటిస్తూ పార్టీకి మరింత హైప్ తేవాలని ప్రయత్నిస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా ఏ వర్గాన్ని దూరం చేసుకోకుండా దగ్గరకు తీసుకునే యత్నంలోనే జగన్ ఉన్నట్లు కనపడుతుంది. గుంటూరులో మిర్చిరైతులు, పొదిలిలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరల కోసం వెళ్లి వారితో మాట్లాడిన జగన్ తాజాగా ఈనెల 9న చిత్తూరు జిల్లా మామిడి రైతులతో కూడా సమావేశం కానున్నారు. ఇలా జిల్లా పర్యటనలతో పాటు మరొకవైపు పార్టీ అనుబంధ విభాగాలపై కూడా ఫోకస్ పెట్టారు.

**సోషల్ మీడియా వింగ్ ను...**

వైసీపీ సోషల్ మీడియా వింగ్ ను కూడా బలోపేతం చేసే దిశగా జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతున్నారని, అయినా బెదరకుండా పనిచేసిన వారికి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతూ వస్తున్నారు. వైసీపీకి సోషల్ మీడియా బలం ఎక్కువ అన్న నేపథ్యంలో ఇటీవల అక్రమ కేసులతో కొంత వెనకబడి ఉండటాన్ని గమనించిన జగన్ ఆ దిశగా వారికి ధైర్యాన్ని కల్పించి, కేసులు వస్తే తాము అండగా ఉంటామని చెబుతున్నారు. మొత్తం మీద పార్టీ నేతలపై జగన్ ఆధారపడకుండా ఇక అనుబంధ విభాగాలను బలోపేతం చేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది.

# 'బలగం' బ్లాక్ బస్టర్ కానీ.. తనకేమైంది?



టాలీవుడ్‌లో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారిపోతున్నాయి. ప్రేక్షకులు ఓటీటీల ప్రభావంతో థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీంతో స్టార్‌లని పక్కన పెడితే మిగతా ఆర్టిస్ట్‌లు, హీరోయిన్‌ల పరిస్థితి కొంత గందరగోళంగా తయారయింది. ఎవరు ఎప్పుడు ఏ సినిమాతో, ఏ సిరీస్‌లో ప్రేక్షకుల ముందుకొస్తారో.. అవకాశాలు లేక ఎప్పుడు కనుమరుగువుతారో తెలియడం లేదు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది కావ్య కల్యాణ్ రామ్. చైల్డ్ ఆర్టిస్ట్‌గా పదకొండు సినిమాల్లో నటించిన ట్రాక్ రికార్డ్ తన సొంతం. - గంగోత్రి - లో వల్లంకి పిట్ట పాటతో అందరినీ ఆకట్టుకుని పాపులర్ అయిన కావ్య కల్యాణ్ రామ్ హారర్ థ్రిల్లర్ మూవీ %-% మసూద%-%తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తిరువీర్, సంగీత, బాంధవీ శ్రీధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన హీరోయిన్‌గా తొలి ప్రయత్నంలోనే సక్సెస్‌ని అందించింది. దీని తరువాత కమెడియన్ వేణు దర్శకత్వంలో దిల్ రాజు ఫ్యామిలీ వారసులు హర్షిత్‌రెడ్డి, హర్షితా రెడ్డి నిర్మించిన %-%బలగం%-%లో నటించింది.

ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ఏ స్థాయిలో సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మళ్లీ పల్లెల్లోని జనం భారీ సంఖ్యలో థియేటర్లకు పరుగులు తీసేలా చేసి అలనాటి రోజుల్ని గుర్తు చేసింది. పల్లె పల్లెన, సిటీల్లోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారి దర్శకుడు వేణు, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించింది. చిన్న బడ్జెట్‌తో మనసుకు హత్తుకునే భావోద్వేగాల సమాహారంగా తెరకెక్కిన ఈ సినిమా నటుడిగా ప్రియదర్శికి, హీరోయిన్‌గా కావ్య కళ్యాణ్‌రామ్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ తరువాత ప్రియదర్శి హీరోగా బిజీ అయిపోయాడు. వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తనని దృష్టిలో పెట్టుకుని దర్శకులు కథలు రాస్తూ సరికొత్త కథలని తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే 'బలగం'లో హీరోయిన్‌గా నటించిన కావ్య కల్యాణ్ రామ్ కెరీర్ మాత్రం ఇందుకు భిన్నంగా సాగుతోంది. ఈ మూవీ తరువాత కావ్య 'ఉస్తాద్%-%తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. 2023లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అనిపించుకుంది. అక్కడి నుంచి ఇంత వరకు కావ్య కల్యాణ్‌రామ్ నుంచి మరో సినిమా రాలేదు. ఆమె సినిమా చేసి దాదాపు రెండేళ్లవుతోంది. తను కావాలనే గ్యాప్ తీసుకుందా? లేక ప్రస్తుత పరిస్థితుల కారణంగా తనకు అవకాశాలు రావడం లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## బ్లూ డ్రెస్‌లో దిశా పటానీ డ్రీమీ లుక్ హృదయాలను గెలుచుకుంది



## చంద్రిక రవి గ్లామ్ తెరవెనుక క్షణం





## డేటింగులు పరిణతితో ఆలోచించేలా చేసాయి

బోయ్ ఫ్రెండ్ ని ఎలా ఎంపిక చేసుకోవాలో నేటితరం అమ్మాయిలకు తెలిసింది తక్కువే. అయితే అలాంటి వారికి సారా అలీఖాన్ ఇచ్చిన సలహాలు చాలా రకాలుగా సహకరిస్తాయి. ఇంతకీ సారా ఏం చెప్పింది? అంటే.. తన గతానుభవాల నుంచి అసలు బోయ్ ఫ్రెండ్ ని అమ్మాయిలు ఎలా అర్థం చేసుకోవాలో చక్కగా చెప్పింది. కొంత విరామం తర్వాత అనురాగ్ బసు - మెట్రో ఇన్ డినో- తో సారా తిరిగి తెరపైకి వచ్చింది. ప్రజాదరణ పొందిన - లైఫ్ ఇన్ ఎ మెట్రో - కు ఇది సీక్వెల్.

ఈ సీక్వెల్ లో సారా నటనకు ప్రశంసలు కురుస్తున్నాయి. తాజా ఇంటర్వ్యూలో తాను ప్రస్తుతం ఒంటరిగా ఉన్నానని సారా చెప్పింది. మోడ్రన్ లవ్ అనేక సమస్యలతో కూడకున్నదని సారా చెప్పింది. నేడు ప్రేమకు కొరత ఉందని కూడా అంది. తన గత సంబంధాలు తనను పరిణతి ఉన్న అమ్మాయిగా తయారు చేసాయని చెప్పింది.

అలాగే ప్రేమ భాష గురించి సారా ఆసక్తికరంగా వివరించింది. నిజానికి ప్రేయసి- ప్రియుడు వారి భావాలను వ్యక్తపరిచే విధానం వేరుగా ఉంటుంది. ప్రతి ఒక్కరికి వారి సొంత మార్గాలు ఉంటాయి.

మీ ప్రేమ భాష మీ భాగస్వామి సరిపోలకపోవచ్చు. కానీ ఎవరికి వారు తమకు తెలిసిన మార్గంలో తమ వంతు కృషి చేస్తున్నారని అర్థం చేసుకోవాలి అని సారా అన్నారు. అయితే తన పాత బోయ్ ఫ్రెండ్స్ ని పోలి ఉండని వ్యక్తి కోసం వెతుకుతానని సారా చెప్పింది.

**భాగస్వాములు ఆర్థికంగా ఖర్చు విషయంలో షేర్ చేసుకోవాలని కూడా సారా తెలిపింది.**

ఏదైనా డేటింగ్ యాప్‌లలో ఉన్నారా? అని ప్రశ్నించగా, తాను ఎప్పుడూ డేటింగ్ యాప్‌ను ఉపయోగించలేదని కొందరు ఉపయోగించడం బాగానే ఉన్నా కానీ ప్రతిదీ డిజిటల్‌గా మారిన ప్రపంచంలో, భాగస్వామిని కలవడం కూడా డిజిటల్‌గా మారితే అది నాకు సరదా ఇవ్వదు! అని సారా చెప్పింది. సారా చెబుతున్న దానిని బట్టి తనతో డేటింగ్ చేసిన సుశాంత్ సింగ్ రాజ్ పుత్, కార్తీక్ ఆర్యన్ గురించి రాంగ్ సైడ్ చెబుతున్నట్టే అనిపిస్తోంది.